ప్రజాశక్తి

శనివారం 15 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు




గుంటూరు



పల్నాడు

ఓటర్ల జాబితా తప్పుల తడక

- పట్టభద్రుల్లో భారీగా డబల్ ఎంట్రీలు
- దరఖాస్తులను పరిశీలించకుండానే ఇబ్బడిముబ్బడిగా ఆమోదం
- అక్రమాలకు తెరతీసిన కూటమి



618	223	223/596	SIVA RAMA PRASAD KATRAGADDA	BASAVAIAH KATRAGADDA	VASUNDARA RESID, VASUNDARA RESIDENCY, PATTABHIPURAM, GUNTUR ✓ VASUNDARA RESID, lñhg , acz'4@dc,
619	223	223/603	CHINNA RANGASWAMY GADDALLA	VENKATAIAH GADDALLA	VIJAYAPURI RESI, VIJAYAPURI 5TH LINE;GUNTUR, PATTABHIPURAM ✓
620	223	223/604	PUSHPAKUMARI VUNNAM	YVRAMANANEYULU VUNNAM	VISWASRI RESIDE, PATTABHIPURAM, RAJENDRANAGAR, GUNTUR ✓ VISWASRI RESIDE, o o°&o@Mr\6,
621	223	223/605	BASAVA NANDIKESWARARA O KOGANTI	BASAVAPUNNIAH KOGANTI	YAGANI CASTLE, RAJENDRANAGAR, PATTABHIPURAM, GUNTUR ✓
622	223	223/621	SRIKANTHTADEPA LLI	SUBRAMANYA SASTRYTADEPALLI SUBRAMANYA SASTRYo•Z	FLAT NO 502, DWARAKA SAI NILAYAM, 2ND LANE OLD PATTABHIPURAM, GUNTUR ✓ FLAT NO 502, DWARAKA SAI NILAYAM, 2ND LANE OLD PATTABHIPURAM,
623	223	223/638	SYAMALA DEVIGANESUNI	NARAYANA	, RAJENDRA NAGAR 2ND LANE PATTABHIPURAM, ✓
624	223	223/639	ZEENATHSYED	YUNIS KHAN	, V N R TOWERS IST LANE PATTABHIPURAM, ✓
625	223	223/640	VENKATA NAGESWARA BABUB	RDHA KRISHNA	, PATTABHIPURAM,

793	247	223/596	SIVA RAMA PRASAD KATRAGADDA	BASAVAIAH KATRAGADDA	VASUNDARA RESID VASUNDARA RESIDENCY, PATTABHIPURAM, GUNTUR ✓ VASUNDARA RESI lñhg , aez'4@do,
794	247	223/603	CHINNA RANGASWAMY GADDALLA	VENKATAIAH GADDALLA	VIJAYAPURI RESI, VIJAYAPURI 5TH LINE;GUNTUR, PATTABHIPURAM
795	247	223/604	PUSHPAKUMARI VUNNAM	YVRAMANANEYULU VUNNAM	VISWASRI RESIDE, PATTABHIPURAM, RAJENDRANAGAR, GUNTUR VISWASRI RESIDE o o°&o@Mr\6,
796	247	223/605	BASAVA NANDIKESWARARA O KOGANTI	BASAVAPUNNIAH KOGANTI	YAGANI CASTLE, RAJENDRANAGAR PATTABHIPURAM, GUNTUR
797	247	223/621	SRIKANTHTADEPA LLI	SUBRAMANYA SASTRYTADEPALLI SUBRAMANYA SASTRYo•Z	FLAT NO 502, DWARAKA SAI NILAYAM, 2ND LA OLD PATTABHIPU GUNTUR ✓ FLAT NO 502, DWARAKA SAI NILAYAM, 2ND LA OLD PATTABHIPU ✓
798	247	223/638	SYAMALA DEVIGANESUNI	NARAYANA	, RAJENDRA NAGA 2ND LANE PATTABHIPURAM
	247		ZEENATHSYED	YUNIS KHAN	, V N R TOWERS I LANE

వేర్వేరు నంబర్లతో రెండు చోట్ల పేర్లున్న ఓటరు జాబితా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం టిడిపి కూటమి నేతలు పలు అక్రమాలకు తెరతీశారు. ఓటర్ల జాబితాల్లో పేర్లు చేర్పించే ప్రక్రియలోనే అక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా ఒక వ్యక్తి పేరుతో రెండు మూడు చోట్ల ఓటరుగా ఉన్నట్టు తాజాగా విడుదల చేసిన జాబితాల్లో డబల్ ఎంట్రీలు కన్పిస్తున్నాయి. ఒకే పేరు రెండుమూడు చోట్ల తారసపడుతున్నా ఏ స్థాయి అధికారీ వీటిపై దృష్టి సారించలేదు.

ఈ స్థానానికి 2019లో జరిగిన ఎన్నికల్లో కంటే ఈసారి దాదాపు లక్ష మంది ఓటర్లు పెరిగారు. కూటమి నేతల ఆరు నెలల ముందు నుంచే కొత్త ఓటర్ల చేర్పించేందుకు పలు శిబిరాలు ఏర్పాటు చేశారు. లక్ష ఓటర్ల పెరుగుదల ఉన్నా ఒక వ్యక్తిపేరుతో రెండు మూడు చోట్ల పేర్లు ఉండటం చర్చనీయాంశంగా మారింది. సాధారణ ఓటర్ల జాబితాకు ఆధార్ లింక్ చేయడం ద్వారా డబల్ ఎంట్రీలను నివారిస్తామని గతంలో ఎన్నికల కమిషన్ ప్రకటించినా ఆచరణలో సాధ్యం కాలేదు. అయితే పట్టభద్రుల ఓటర్ల జాబితాల రెండు జిల్లాల పరిధిలో చాలా తక్కువగా ఉండటం వల్ల పరిశీలన చేయడం అధికారులకు కష్టమైన పని కాదు. అంతేగాక ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా డబల్ ఎంట్రీలను నివారించవచ్చు. పట్టభద్రులకు తప్పని సరిగా డిగ్రీ విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకోవడం వల్ల రెండుసార్లు ఒకే పేరు ఓటర్ల జాబితాల్లోకి వచ్చిందనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. అంతేగాకుండా ఆధార్ అనుసంధానం, ధ్రువపత్రాలకు కూడా అనుసంధానం చేయడం ద్వారా డబల్ ఎంట్రీలను నివారించే అవకాశం ఉన్నా ఇప్పటి వరకు అధికారులు ఈ ప్రక్రియను పరిశీలించలేదు. దీంతో యథాతథంగా డబల్ ఎంట్రీలు జాబితాల్లోకి వచ్చేశాయి.

గురువారం రాత్రి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి విడుదల చేసిన జాబితాల ప్రకారం పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌లో 3,47,116 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది.కానీ వీటిల్లో డబల్ ఎంట్రీల వల్ల వేలాది మంది పెరిగినట్టు తెలుస్తోంది. ప్రధానంగా టిడిపి సానుభూతిపరులుగా ఉన్న పేర్లు జాబితాల్లో రెండు మూడు సార్లు దర్శనమిస్తున్నాయి. అత్యధికంగా గుంటూరు నగరంలోనే ఇవి ఉన్నాయి. మొత్తం ఆరు రెవెన్యూ జిల్లాల పరిధిలో 33 నియోజకవర్గాల్లో పట్టభద్రుల ఓటర్లు ఉండగా గుంటూరులోనే అత్యధికంగా 108109 మంది ఓటర్లున్నారు. గుంటూరుకు కంటే అత్యధిక పట్టభద్రులున్న ఎన్‌టిఆర్ జిల్లాలో 78063 మంది ఓటర్లుగా నమోదయ్యారు. కృష్ణా జిల్లాలో 63,114 మంది, పల్నాడు జిల్లాలో 57238 మంది, బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు, బాపట్ల, రేపల్లె నియోజకవర్గాల పరిధిలో 24493, ఏలూరు జిల్లా పరిధిలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో 16,099 మంది ఓటర్లున్నారు. పురుషులే కాకుండా మహిళల పేరుతో కూడా డబల్ ఎంట్రీలు దర్శనం ఇస్తున్నాయి. ఓటర్ల జాబితాలను పరిశీలించిన అభ్యర్థులు పలువురు ఈ బాగోతాలు చూసి కంగారు పడిపోతున్నారు. డబల్ ఎంట్రీలు దర్శనమిస్తున్నా ఇంత వరకు అధికారులు ఎక్కడా పరిశీలన చేయకుండా గురువారం రాత్రి తుది జాబితాలను విడుదల చేయించేశారు.



మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

నిస్వార్థంగా పనిచేసే లక్ష్మణరావును గెలిపించండి

పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర పేద ప్రజల సమస్యలపై నిస్వార్థంగా పనిచేసే కెఎస్ లక్ష్మణరావును ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు నగరంలోని పలు ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిడిఎఫ్ తరపున గెలుపుపొందిన అభ్యర్థులు అవినీతికి దూరంగా, ప్రజల పక్షాన ఉంటూ నిజాతీయిగా పనిచేశారన్నారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పిడిఎఫ్ అభ్యర్థులు ఎప్పుడూ పోటీ చేయరన్నారు. ప్రజా సమస్యలపై మరింత పోరాడేందుకే లక్ష్మణరావు పోటీ చేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలు కాపాడటం కోసం శాసన మండలి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని, ఆ లక్ష్యం నెరవేర్చాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని అన్నారు. 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులకు ఇతర సామాన్య ప్రజలకు అండగా ఉంటూ నిస్వార్థంగా పనిచేస్తున్న లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బాధ్యులు కైలాస్‌నాథ్, ప్రజా సంఘాల నాయకులు సాంబశివరావు పాల్గొన్నారు.

8వ పేజీలో...

మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మె

రేషనలైజేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

వైసిపి కౌన్సిలర్లకు బెదిరింపులు, కిడ్నాప్

వైస్‌ఛైర్మన్ ఎన్నికలో పోలీసులను ప్రయోగిస్తున్న టిడిపి : మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పిడుగురాళ్ల మున్సిపాలిటీ వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 17 న జరగనున్న నేపథ్యంలో టిడిపి నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దుయ్యబట్టారు. నరసరావుపేటలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైసిపి కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, బెదిరించడం అంటే ఎన్నికను అపహాస్యం చేయడమేనన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కారణంగా పిడుగురాళ్ల మున్సిపాల్టీకి నాలుగేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో 33 వార్డులన్నింటినీ ఏకగ్రీవంగా గెలుచుకున్నామని చెప్పారు. ప్రస్తుతం 30 మందికి పైగా వైసిపి కౌన్సిలర్లు ఉన్నప్పటికీ ఉప ఎన్నికను టిడిపి కుట్రపూరితంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. ఉప ఎన్నిక కోసం పోలీస్ యంత్రాంగాన్ని టిడిపి ఉపయోగిస్తోందని, దౌర్జన్యం, పోలీసుల బెదిరింపులతో వైసిపి కౌన్సిలర్లు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. కొందర్ని కిడ్నాప్ చేసేందుకూ ప్రయత్నించారన్నారు. టిడిపి వేధింపులు భరించలేక గ్రామాలు వదిలి వెళ్లిపోయారన్నా గాలించి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

సాగునీరు విడుదల చేయాలి

- మిర్చి, ధాన్యం ధరలు తగ్గి రైతులకు నష్టాలు
- గుంటూరు ఛానల్ విస్తరణకు రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు



విలేకర్లతో మాట్లాడుతున్న పాశం రామారావు

మొక్కజొన్న, మిర్చి, మినుము, పెసర పైర్ల తడుపుల నేపథ్యంలో అప్పాపురం ఛానల్, ఎన్ఎస్‌పి కెనాల్ నీటిని విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో యూరియా కొరత ఉందని, రైతుసేవా కేంద్రాలు, సొసైటీల్లో సత్వరం అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రధాన పంట అయిన మిర్చి ధరలు తగ్గటంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. క్వింటాళ్ రూ.18 వేలున్న ధర రూ.10 వేలకు పడిపోయిందని చెప్పారు. పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో క్వింటాళ్‌కు రూ.20 వేలు కనీస మద్దతు ధర ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వరికి మద్దతు ధర 75 కిలోల బస్తాకు రూ.1740 ప్రకటించినా నిబంధనల సాకుతో సరిగా కొనుగోలు చేయడంలేదని, 80 శాతం మంది రైతులు రూ.1300కే అమ్ముకుని నష్టపోయారని తెలిపారు. నిబంధనలు సడలించి మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారు. శనగ పంటలో తెగుళ్లు ఆశించి పెద్ద ఎత్తున దిగుబడి తగ్గిపోయే పరిస్థితులున్నాయని, దీనిపై ప్రభుత్వం అంచనా వేసి బాధిత రైతులకు పరిహారం అందజేయాలని కోరారు. ఈనెల 24న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో ఈ ప్రాంత ప్రధాన సమస్యలైన గుంటూరు ఛానల్ పొడిగింపునకు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కౌలురైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా బ్యాంకు రుణాలు అందటం లేదని, అర్హులైన కౌలు రైతులందరికీ పంట రుణాలిప్పించాలని కోరారు. సాగు నీటి సంఘాలకు నిధులు కేటాయించి కాల్వల మరమ్మతులు చేయాలన్నారు. సమావేశంలో రైతుసంఘం మండల కార్యదర్శి కె.వెంకటశివరావు, నాయకులు పి.సుధీర్, ఎన్.రాజేంద్ర పాల్గొన్నారు.



ఏసురత్నంకు శుభాకాంక్షలు తెలుపుతున్న తిరుమలేష్, ఖుద్దూస్, ఖాసిం

గుంటూరు ఉప విద్యాశాఖాధికారిగా ఏసురత్నం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఉప విద్యాశాఖ అధికారిగా నియమితులైన జి.ఏసురత్నంను జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఎ.తిరుమలేష్, ఎంఇఒ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం అభినందించారు. శుక్రవారం డిఇఒ కార్యాలయంలో ఏసురత్నంను కలిసి పూలబొకే అందచేసి, శాలువాతో సత్కరించారు.అందరి సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని డిప్యూటీ డిఇఒ అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసురత్నం ఆర్‌జెడి, డిఇఒలను మర్యాదపూర్వకంగా కలిశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ కెవిపికాలనీ, నల్లచెరువు, శ్రీనివాసరావుతోట, హనుమాన్‌నగర్, ముత్యాలరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లు, డ్రైన్లు నిర్మాణ సమయాలలో స్థానిక వార్డు సచివాలయ ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి పనులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపాలను గుర్తిస్తే సంబందిత కార్యదర్శులు, ఏఈలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఇళ్ల మధ్యల్లో ఖాళీ స్థలాలు వలన చుట్టు పక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలు ఫిర్యాదులు అందిస్తున్నారని, శానిటేషన్ కార్యదర్శులు ఆయా స్థల యజమానులకు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, స్పందించని వారి స్థలాల్లో జిఎంసి బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రతి వ్యాపార, వాణిజ్య సంస్థ డిఅండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేని వాటిని వెంటనే దరఖాస్తు చేయించాలన్నారు. రోడ్ల పక్కన అనధికార క్రయ విక్రయ దుకాణాలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ మధుసూదన్, ఏసిపి మల్లిఖార్జున, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆనంద కుమార్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

కామన్ పీజీ సెట్‌ను రద్దు చేయాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఎన్నికల ముందు పీజీ సెట్‌ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి అన్నారు. శుక్రవారం మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో కార్యదర్శి కృష్ణమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాసర్ జీ మాట్లాడుతూ 2021 ముందు పీజీ సెట్ ల నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూని వర్సిటీ నిర్వహించే వారని 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారన్నారు. దీనివలన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 30 నుండి 40శాతం అడ్మిషన్స్ లేక ఖాళీగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీలలో భాగంగా నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు.విశ్వావిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలనీ తెలిపారు.మెమోరాండం అందచేసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యశ్వంత్, నాయకులు డేవిడ్, గౌతమ్ పాల్గొన్నారు.

వివాదాలకు తావులేకుండా రీ సర్వే

ప్రజాశక్తి - కొల్లిపర

భూ రీ సర్వే నిర్వహించేటప్పుడు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అధికారులు సర్వే నిర్వహించాలని తెనాలి సబ్ కలెక్టర్ వి సంజనాసింహ తెలిపారు. రీ సర్వే పైలట్ ప్రాజెక్టు క్రింద మండలంలో కుంచవరం ఎంపిక చేయడం జరిగింది. శుక్రవారం కుంచవరం గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ను ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి రీ సర్వేలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వటమే కాకుండా రైతు సమక్షంలోనే రీ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి గ్రామ సర్వియర్లు గ్రామ రెవెన్యూ అధికారులకు రీ సర్వేపై తగు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి అయ్యేటట్లు చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ మండల సర్వేయర్ శ్రీనివాసరావు వీఆర్వో భాష సర్వేయర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చేబ్రోలు** :మండలంలోని మంచాల గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. శుక్రవారం సర్వే జరుగుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ భార్గవ్ తేజ్ పరిశీలించారు. ఆయన సర్వే చేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. సర్వే జరుగుతున్న విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేని సమర్థవంతంగా , కచ్చితత్వంతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారని తెలిపారు.



రీసర్వేపై అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజనాసింహ



డిగ్రీ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గురువారం విడుదల చేసిన 3వ ఏడాది బి.ఎస్.సి, బీకాం 5వ సెమిస్టర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి మార్కులు సాధించి ప్రతిభ చాటారని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు టి హేమ, షేక్ కరిమున్నీసా, ఏ సునీత, బి రజియ, రాణి సయ్యద్ మున్నూరునిసా, సయ్యద్ మేమీనా కౌసర్ ఉత్తమ మార్కులు సాధించారన్నారు. తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలతో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధిస్తున్నాదుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్ కె సతీష్ బాబు అకాడమిక్ డైరెక్టర్ యోగేశ్వరరావు, శివన్నారాయణ ,ఎం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

24న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తాడేపల్లిలోని గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఈనెల 24వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు.ఈ మేరకు రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు గ్రామంలోని శివాలయం వద్ద శుక్రవారం కరపత్రాలను పంపిణీ చేశారు.ఉపాధి పనులు 200 రోజులు కల్పించి వలసలను ఆపాలని, రోజు వారీ కూలీ రూ 700 ఇవ్వాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఈశ్వరరావు చెప్పారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి కంభంపాటి దేవుని దయ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, మహిళా సమాఖ్య నాయకులు తోకల అనురాధ, రేపూడి శ్రీనివాసరావు సోమయ్య, మేరీ భాయి,అరుణ కుమారి,సామ్రాజ్యం,సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న తిరుణాళ్లకు కోటప్పకొండ ముస్తాబవుతుంది. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలను కల్పించే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు దగ్గరుండి పనులను పరిశీలిస్తూ, తగు సూచనలు సలహాలు ఇస్తున్నారు. గత 5 రోజుల నుండి కోటప్పకొండ పైన కొండ క్రింది వందలాది మంది కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంట బెట్టుకోని పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోటప్పకొండ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖధికారులకు సూచించారు. అక్కడే వున్నా అధికారులతో నాయకులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కడియాల రమేష్ బాబు, గుత్త అంకమ్మ చౌదరి వున్నారు.

పులి చిన్నా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తుళ్లూరు : అమరావతి దళిత జెఎసి,టిడిపి నాయకులు పులి చిన్నా కుటుంబ సభ్యులను తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పరామర్శించారు.చిన్నా తల్లి మరియమ్మ వర్ధంతి కార్యక్రమం ఉద్దండ్రాయనిపాలెంలో కొద్దిరోజుల క్రితం జరిగింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శుక్రవారం ఉద్దండ రాయునిపాలెం లోని చిన్నా ఇంటికి వెళ్లి పరామర్శించారు.

జిలాని కుటుంబాన్ని పరామర్శించిన తిరువూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తాడికొండ

తన చిన్ననాటి స్నేహితుడు షేక్ జిలాని కుటుంబాన్ని తిరువూరు ఎమ్మెల్యే కొలికేపూడి శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు.జిలాని తండ్రి అయిన షేక్ బాజీ వయోభారంతో గురువారం మతిచెందారు.జిలాని సతీమణి షేక్ రిజ్వానా 2018, 2019లో తాడికొండ ఎంపీపీగా పనిచేశారు శ్రీనివాసరావుకు జిలాని కుటుంబంతో మంచి స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి.

ప్రతి రైతూ యూనిక్ ఐడి నంబర్ పొందాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

సొంత పొలము కలిగిన ప్రతి రైతు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే 11 అంకెలగల యూనిక్ ఐడిని పొందాలి అని మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు. మండల కేంద్రమైన మేడికొండూరు రైతు కేంద్రం వద్ద సొంత పొలం కలిగిన రైతులకు దేశవ్యాప్తంగా గుర్తింపు ఐడి నమోదు కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈవో నాగరాజు మాట్లాడుతూ 2025-2026 నుంచి పీఎం. కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు, ఇన్పు సబ్సిడీ, సూక్ష్మ సెద్య పరికరాలు, ఇతర రాయితీ పథకాలు పారదర్శకంగా రైతులకు అందించడానికి ఫార్మర్ ఐడి నెంబర్ ఇస్తున్నట్లు తెలిపారు. సొంత భూమి కలిగిన ప్రతి రైతు మండలం లోని రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కు అనుసంధానం ఐన ఫోన్ నెంబర్ ద్వారా ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ నందు నమోదు చేయించు కుని యూనిక్ ఐడి పొందవచ్చు తెలిపారు. ఒక రైతుకు వేరువేరు ప్రాంతాలలో పొలాలు ఉన్నప్పటికీ ఒక ప్రాంతంలోని ఐడి నెంబరు సరిపోతుందని తెలిపారు.

బస్సులో మంటలు - తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - తుళ్లూరు

షార్ట్ సర్క్యూట్‌తో బస్సులో మంటలు చెలరేగాయి. రాజధాని అమరావతి పరిధిలోని ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీకి చెందిన బస్సులో శుక్రవారం రాత్రి కొందరు కార్మికులు వడ్డమాను గ్రామం వెళుతుండగా ఆనంతవరం గ్రామ శివారులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు వచ్చి మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తెనాలి

మద్యానికి డబ్బులివ్వలేదన్న కారణంగా దుండగల చేతుల్లో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం స్థానిక నాజరు పేటకు చెందిన బసవయ్య అద్దెకు ఆటోలను ఇస్తుంటాడు. అతని వద్ద అంగలకుదురుకు చెందిన అనిల్ ఆటోలు అద్దెకు తీసుకునేవాడు. ఈ నేపథ్యంలో అనిల్‌తో పాటు ఇస్లాంపేటకు చెందిన జూపల్లి వేణు, అతని స్నేహితుడు రాము గత నెల 31వ తేదీ రాత్రి మద్యం తాగడానికి బసవయ్యను డబ్బు అడుగగా అతను ఇచ్చేందుకు నిరాకరించాడు. దాంతో ఆగ్రహించిన వేణు, రాము కలిసి తమ వద్ద ఉన్న కత్తితో బసవయ్య పై దాడి చేశారు. బాధితుడు చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద పోలీసులు కేసు నమోదు చేశారు . అయితే చికిత్స పొందుతూ బసవయ్య పరిస్థితి విషమంగా మారడంతో శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి - తెనాలి

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు గాయాలపాలైన ఘటన మండలంలోని ఖాజీపేట వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. బసివి రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వినోద్ తన భార్య దుర్గాభవానితో కలిసి నందివెలుగు వైపు నుండి బైక్ పై వెళుతుండగా ఖాజీపేట ఎ1 ఫంక్షన్ హాలు సమీపంలో ఎదురుగా వచ్చిన కార్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా కారు కొలకలూరు గ్రామానికి చెందిన వ్యక్తిదని స్థానికులు చెబుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ ప్రతాప్ కుమార్ తెలిపారు.

వర్సిటీలో న్యాయ విద్యార్థుల మధ్య ఆధిపత్య పోరు



వర్సిటీ అధికారులతో చర్చిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-ఏఎన్‌యూ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో న్యాయ విద్యార్థుల మధ్య ఆధిపత్యపోరు సాగుతోంది. తాజాగా కళాశాలలో ఒప్పంద అధ్యాపకుడు కిశోర్‌కుమార్ రాజీనామా వివాదానికి ఆజ్యం పోసింది. శుక్రవారం కిశోర్‌కుమార్‌కు మద్దతుగా ఒక వర్గం.. తమను అన్ని రకాల్లలా అణగదొక్కుతున్నారంటూ మరో వర్గం బహిరంగంగా విమర్శలకు తెర తీశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇరు వర్గాలూ బాహాటంగానే విమర్శలు, ప్రతి విమర్శలకు దిగారు.

రిజిస్ట్రార్ ముందు నేరుగా విమర్శలు చేసుకున్నారు. లా కళాశాలలో కిశోర్ సేవలు అవసరమని.. ఆయన అధ్యాపకుడని.. ఆయనను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఓ వర్గం వాదనకు దిగింది. నిజనిర్ధారణ కమిటీ వేసి కారకులను శిక్షించాలని డిమాండ్ చేసింది. మరోవైపు తమను అన్ని రకాలుగా అణగదొక్కి మార్కులు, హాజరు, కుల వివక్షత చూపుతున్నారంటూ మరో వర్గానికి చెందిన కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మంచిగా చదువుతున్నా.. నిత్యం కళాశాలకు హాజరైనా మార్కులు తగ్గిస్తున్నారని, హాజరు విషయంలోనూ వివక్షత చూపుతూ కేవలం తమను చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో వెళ్లిన అధ్యాపకులపై లేని అభిమానం.. కిశోర్‌పై ఎందుకంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

సత్తెనపల్లిలో దొంగల బీభత్సం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని పలు దుకాణాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. దుకాణాల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, నగదు అపహరించుకుపోయారు. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. షాదీఖానా సమీపంలో ఉన్న హెూండా షోరూమ్, శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎరువుల దుకాణంలో రూ.2 లక్షలు, హెూండాషోరూంలో రూ.83 వేల నగదును అపహరించారు. దుకాణాల్లో ఉన్నా సీసీ కెమెరా వైర్లు ధ్వంసం చేసి కెమెరాలు, డీవీఆర్ పరికరాలను దొంగలు ఎత్తుకెళ్లారు. దుకాణ యజమానులు పోలీస్ లకు ఫిర్యాదుచేశారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు. సమీప దుకాణాల్లో ఉన్న సీసీ పుటేజీని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దస్తావేజు పోయినవి

నా తల్లి గారైన కాళహస్తి సుబ్బాయమ్మ భర్త (లేటు) పిచ్చయ్య గారి పేరిట గల ఆస్తి తాలుకు ద.నెం. 3255/1983 గల ఒరిజినల్ దస్తావేజు E.C. కొరకు దరఖాస్తు చేయు నిమిత్తం చిలకలూరిపేట సబ్ రిజిస్టర్ ఆఫీసుకు వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు క్రింది అడ్రసు నందు తెలుపగలరని మనవి.

ఇట్లు : **కాళహస్తి శ్రీనివాసరావు**
తండ్రి (లేటు) పిచ్చయ్య, డి.నెం. 131-8-1783,
S.V.S. హైట్స్, 301, గోరంట్ల, గుంటూరు
సెల్ నెం. 73967 99303.

పేరు మార్పు

పెండాలా వెంకట మోహన్ రావు నా అసలు పేరు. నా ఆధార్ కార్డ్ బేరింగ్ నెం.**798804672356**, నా పాన్ కార్డ్ బేరింగ్ నెం. **ADNPP4575F** నా మునుపటి భారతీయ పాస్‌పోర్ట్ బేరింగ్ నెం. **K4746169** నా పేరు పెండాలా వెంకట మోహనారావు అని చూపిస్తుంది. నా S.S.C సర్టిఫికేట్ నా పేరును పొరపాటు కారణంగా **పెండాలా మోహనారావు** అని పేర్కొంది. నా పేరును పెండాలా వెంకట మోహన్ రావు అని ప్రస్తావించడంతో నా పాస్‌పోర్ట్‌కు పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్నాను. పునరుద్ధరణ పాస్‌పోర్ట్‌లో నా పేరును **పెండాలా వెంకట మోహన్‌రావు** గా మార్చారు. నేను నా పేరుతో **పెండాలా వెంకట మోహన్‌రావు** అని కొనసాగుతాను.

పైన పేర్కొన్న వాస్తవాలు నా జ్ఞానం, నమ్మకం మరియు సమాచారం యొక్క ఉత్తమమైన వాటికి నిజం మరియు సరైనవి అని దీని ద్వారా ప్రకటించారు.

ఈ-కామర్స్‌లో డ్వాక్రా మహిళల ఉత్పత్తుల విక్రయాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని.. అందులో భాగంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫారంలో ఒకే రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా గిన్నీస్ రికార్డ్ సాధించడానికి గుంటూరు నగరంలో సభ్యులను భాగస్వాములు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మెప్మా సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా సిఎంఎంలు, సిఓలు, ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్ ఈ-కామర్స్ ద్వారా ఒకే రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా సుమారు రూ.1 కోటి ఆదాయం సభ్యులకు అందేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి ఉత్పత్తుల కొనుగోలుకు ఆర్డర్ల ప్రీబుకింగ్ ఆప్షన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. గుంటూరు నగర అభివృద్ధిలో రాబోయే కాలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తామని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే ఈ కామర్స్ అమ్మకాల్లో గుంటూరు నగరంలోనే లక్ష మందితో ఉత్పత్తులు అమ్మకం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, మెప్మా పీడీ విజయలక్ష్మి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S. No.266/2021

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడ
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి...వాది
ఎదిరి
కొండారెడ్డి తిరుపాలు (లేటు) మరియు నలుగురు
..... ప్రతివాదులు

టు:
4వ ప్రతివాది :
కొండారెడ్డి ప్రభాకర్, తండ్రి తిరుపాలు(లేటు),
డోర్.నెం.1-190, కొత్త ఉప్పలపాడు గ్రామం,
నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా
5వ ప్రతివాది :
కొండారెడ్డి రత్నం, తండ్రి తిరుపాలు(లేటు),
డోర్.నెం. 1-190, కొత్తఉప్పలపాడు గ్రామం,
నూజండ్ల మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడ, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని మీరు బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారి అగుటకు ఎన్ని సార్లు బత్తాలు కట్టినను మీరు దావాసమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా. పై కోర్టునందు వాయిదా ది.24-02-2025 న అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని ఉ॥ 10-30 ని లకు పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుప గలరు అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- 24-02-2025

ఇట్లు
చాగంటి వీరాంజనేయ చౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ.
సెల్ నెం.9848021892

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 64/2012

Between :
పోతిరెడ్డి నాగలక్ష్మి .... వాది
మరియు
1) మాగులూరి సుబ్బారెడ్డి (డైడ్) మరియు 13 మంది .... ప్రతివాదులు

To
1) తుమ్మల వెంకటరెడ్డి తండ్రి సింగారెడ్డి (R11)
2) తుమ్మల అంజిరెడ్డి తండ్రి సింగారెడ్డి (R12)
3) చేవూరి శేషమ్మ భర్త రమణారెడ్డి (R13)
4) వజ్రాల సామ్రాజ్యం భర్త శ్రీనివాస రెడ్డి (R14)
రెస్పాండేట్స్ 11 to 14 రెసిడెన్ట్ ఆఫ్ తాళ్లూరు (గ్రామం) ఫిరంగిపురం (మండలం) గుంటూరు (జిల్లా)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున పైకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయ చేసినారు.మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల మీరు గానీ, మీ తరపు వకీలు గానీ పైకోర్టులో తేది 04-03-2025న ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలుసుకునేది.

వాయిదా తేది : 04-3-2025
// శ్రీ కోర్టు వారి అనుమతితో//
అద్దంకి
తేది : 14-02-2025 **ఇట్లు**
అడుసుమల్లి నాగార్జునరావు
వాది తరపు న్యాయవాది,
అద్దంకి

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అనదపు జిల్లా జడ్జి కోర్టులో
ఎ.ఎస్. నెం: 28/2023

వల్లపునేని వెంకటస్వామి అలియాస్
నడిపి వెంకటస్వామి, తండ్రి: సుబ్బయ్య,
నివాసం: పడమర లక్ష్మీపురం గ్రామం,
దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా ...అప్పిలెంట్
వర్సెస్
1. తమ్మాటివ చిన్న పీరయ్య, తండ్రి: రాఘవయ్య, నివాసం: పడమర వీరాయపాలెం గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.
2. రావిపాటి వీరాంజనేయులు అలియాస్ కొండలు, తండ్రి: వెంకట నారాయణ, పడమర వీరాయపాలెం గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.
3. పత్తి రమాదేవి, భర్త: సుబ్బయ్య, నివాసం: ఇండ్ల చెరువు గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.
4. మేడవరం రాఘవప్రసాద్, తండ్రి: కోటయ్య, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.
5. మేడవరం మహేష్‌శర్మ, తండ్రి: రాఘవప్రసాద్, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.
6. మేడవరం అనిల్‌కుమార్, తండ్రి: రాఘవప్రసాద్, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా ...రెస్పాండెంట్లు

టు,
4వ రెస్పాండెంట్ : మేడవరం రాఘవప్రసాద్, తండ్రి:కోటయ్య, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.
5వ రెస్పాండెంట్ : మేడవరం మహేష్‌శర్మ, తండ్రి: రాఘవప్రసాద్, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.
6వ రెస్పాండెంట్ : మేడవరం అనిల్‌కుమార్, తండ్రి: రాఘవప్రసాద్, నివాసం: వినుకొండ టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.

పైన కనపరిచిన 4, 5, 6వ రెస్పాండెంట్లు అయిన మీపై అప్పిలెంట్ అయిన వల్లపునేని వెంకటస్వామి అలియాస్ నడిపి వెంకటస్వామి, తండ్రి: సుబ్బయ్య, పడమర లక్ష్మీపురం గ్రామస్తుడు దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా వారు తమరుపై అప్పిలెంట్ దావా మార్కాపురం 6 అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో అప్పీల్ సూట్ నెంబరు-28/2023 గా దావా వేసినారు కావున 4,5,6వ రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినా తీసుకొన కుండా కాలాయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చినారు. కావున తేదీ: 25-02-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల ఈ దావాను మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని తలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-02-2025
దొడ్డా సత్యనారాయణరెడ్డి,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9133007089.

ఆటోనగర్‌లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-మంగళగిరి



మంగళగిరి పట్టణ పరిధిలోని ఆటోనగర్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటో నగర్ 4వ లైన్‌లో ప్లాస్టిక్‌కు సంబంధించిన ఓ దుకాణంలోని వ్యర్థాల్ని బయటకువేసి వాటికి నిప్పు అంటించగా.. మంటల వేడికి పైన ఉన్న ఫైబర్ కేబుల్‌కు మంటలు అంటుకున్నాయి. అదే సమయంలో సర్వీస్ వైరుకు కూడా నిప్పు అంటుకుంది. స్థానిక విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగి విద్యుత్ సరఫరా నిలిపి వేయటంతో ప్రమాద తీవ్రత తగ్గింది. సకాలంలో అక్కడికి చేరుకుని ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కేవలం సదరు దుకాణంలోకి వెళ్లే సర్వీస్ వైరు మాత్రమే డ్యామేజ్ అయిందని, దుకాణదారుడి నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు.

వర్సిటీ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జాతీయస్థాయి సమైక్యత శిబిరానికి కెఎల్ యూనివర్సిటీ నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యూనివర్శిటీ యాజమాన్యం శుక్రవారం అభినందనలు తెలిపింది. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌లోని వై.ఎన్ కళాశాలలో 7 రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి సమైఖ్యతా శిబిరానికి శాస్త్రీయ నత్య విభాగం నుంచి పి.నందిని, సంస్కృతి సాంప్రదాయాలు విభాగం నుంచి కె.సాయిచైతన్య హాజరయ్యారని వర్శిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు శుక్రవారం తెలిపారు. నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరానికి దేశంలోని పది రాష్ట్రాల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారన్నారు. దేశంలోని విభిన్న ప్రాంతాల నుంచి యువతను ఒకచోటకు చేర్చి, వారి మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడమే శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహనా సదస్సు

ఎన్‌సీసీ బి, సి సర్టిఫికెట్లపై స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ వర్సిటీ ఆంధ్రా బెటాలియన్ క్యాడెట్లకు అవగాహన కల్పించారు. సదస్సుకు గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మెరుగైన గ్రేడ్ సాధించేందుకు పలు సూచనలను చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు.. జూనియర్ డివిజన్ వినుకొండ..
E.A No:14/2023 O.S No:58/2019
E.P No: 15/2020

Between:
గనేసన నాగేశ్వర రెడ్డి ... DHR
V/S
మూలె శిరీష రెడ్డి అండ్ అదర్స్ ... JDRS
1) మూలె శిరీషా w/o ఏడుకొండలు రెడ్డి (లేటు)
2) మూలె నందిని రెడ్డి D/o ఏడుకొండలు రెడ్డి (లేటు)
3) మూలె వెంకట కార్తీక్ రెడ్డి S/o ఏడుకొండలు రెడ్డి (లేటు)
2,3 మైనర్స్ రిప్ బై మదర్ నేచురల్ గార్డియన్, మూలె శిరీషా W/o ఏడుకొండలు రెడ్డి (లేటు).

పై నెంబర్ E.A నందు శ్రీయుత కోర్టు వారు నుండి ఎన్ని మార్లు 1,2,3 లకు సమన్లు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. వాయిదా ది. 24-02-2025న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 24-02-2025

ఇట్లు.
పి చక్రపాణి, బీకాం ఎల్.ఎల్.బి అడ్వకేట్,
కెబిఆర్ కాంప్లెక్స్, షాప్ నెం. 64, స్టేషన్ రోడ్
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం. 98856 44203

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 306/2024

Between:
M.A. KHAN & others . . . Petitioners
And:
K. Devendra & others ... Respondents

NOTICE

To,
R-2: Gottipati Srikanth,
S/o. Satyanarayana,
R/at D.No.2-18,
Sivalayam Street, Thakkellapadu,
Pedda Kakani, Guntur-522 509.

Please take notice that the above-named petitioners herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation & other reliefs and the matter stands posted to **03-03-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-03-2025** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
V.S.R. ANJANEYULU
& P. BHAVANI,
Advocates, Visakhapatnam,
Cell: 9885225799.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE :: KRISHNA :: MACHILIPATNAM
M.V.O.P. NO. 48 / 2019

Between:
Karumuri Adi Sheshu (Injured)
: : PETITIONER/CLAIMANT.
AND
Ammisetti Hari Krishna & 2 others.
:: RESPONDENTS

To:
R3) Adusumilli Dilli Poleswara Rao
S/o. Siva Nageswara Rao, Hindu, a/a 35 years, Driver of crime vehicle AP 27 AX 0789, R/o. Chakrayapale village, Kolliparra Mandal, Guntur District.

పై నెంబరు గల MVOP నందు మీకు నోటీసు అమలు నిమిత్తం ది: 27.02.2025 వ తేదీకి వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరుఅయి ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల పరోక్షముగా, మీకు వ్యతిరేకముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 27.02.2025

మచిలీపట్నం, **ఇట్లు**
తేది: 14.02.2025. **జి.వి.రమణ**
న్యాయవాది, మచిలీపట్నం
సెల్:9393778888.



అధికారులకు సూచనలు చేస్తున్న వినయ్ చంద్

కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కార్యదర్శి పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో కోటప్పకొండ తిరుణాళ్ల జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను దేవాదాయ శాఖ సెక్రటరీ వినయ్ చంద్ ఆదేశించారు. కోటప్పకొండను శుక్రవారం సందర్శించిన ఆయన తిరునాళ్ల పనులపై పర్యవేక్షించారు. ప్రసాదం తయారీ, క్యూ లైన్ల బారికేడ్లను పరిశీలించారు. భక్తులకు క్యూ లైన్లలో ఇబ్బంది కలగకుండా చూడాలని ఎవరికీ ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆర్డీఓ కె.మధులత, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 27న జరిగే పోలింగ్‌లో పల్నాడు జిల్లాలో 56963 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని కలెక్టర్, జిల్లా ఎన్నికలాధికారి పి.అరుణ్‌బాబు తెలిపారు. వీరిలో 37831 మంది పురుషులు కాగా, 19129 మంది మహిళలు, ముగ్గురు ట్రాన్స్ జెండర్స్ ఉన్నారన్నారు. ఎన్నికల కోడ్‌పై నరసరావుపేట కలెక్టరేట్‌లో ఎంపిడిఒలకు శుక్రవారం శిక్షణిచ్చారు. 38 ప్రాంతాల్లో 90 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రిసైడింగ్ అధికారులు 108 మంది, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు108 మంది, ఓపిఓలు 216 మందిని, సూక్ష్మ పరిశీలకులుగా 46 మందిని నియమించినట్లు వివరించారు. 5 రకాల బృందాలను ఏర్పాటు చేశామని, ఎంసిపి-36 బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ -36, స్టాటిక్ సర్వైలేన్స్ -36, వీడియో సర్వైలేన్స్-7 బృందాలు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు- 17 మందిని నియమించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఆర్‌డిఒలు మధులత, రమాకాంత్‌రెడ్డి, మురళికృష్ణ పాల్గొన్నారు.

అంతర పంటల సాగుతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-రాజుపాలెం : ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న మిరప పొలాల్లో అంతర పంటల సాగుతో పెట్టుబడులు తగ్గడంతోపాటు అధిక ఆదాయం పొందొచ్చని ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. మండలంలోని రెడ్డిగూడెంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతు కరిముల్లా సాగు చేస్తున్న మిర్చి పంటను ఆమె శుక్రవారం పరిశీలించారు. అంతర పంటలుగా ఉల్లి, క్యారెట్, బీట్రూట్, ముల్లంగి, కొత్తిమీర, బంతి, ఆముదం తదితర పంటలు వేయటం ద్వారా మిర్చిపైరుకు తామర పురుగు ఆశించకుండా నివారించడంతోపాటు అదనంగా ఆదాయాన్నీ పొందొచ్చని చెప్పారు. ఎకరం పొలానికి రూ.50 వేల పెట్టుబడి అయ్యిందని చెప్పారు. ప్రధాన పంట అయిపోయిన తర్వాత భూములను ఖాళీగా ఉంచకుండా 30 రకాల ప్రీ మాన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్) విత్తనాలను పొలాల్లో చల్లి 45 రోజుల తర్వాత భూమిలో కలయిదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిపిపి భవాని రాజ్, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా నిలిచిన స్త్రీనిధి రుణాలు



దాచేపల్లిలోని స్త్రీశక్తి కార్యాలయ భవనం

- రుణాలకు కిస్తీలు చెల్లిస్తున్నా సిబ్బంది అవకతవకలు
- కొందరి తప్పుల వల్ల అన్ని గ్రూపులకూ చేటు



డ్వాగ్రా గ్రూపు మహిళల సమావేశం (ఫైల్)

ప్రజాశక్తి - దాచేపల్లి

ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులపాలయ్యే కంటే డ్వాక్రా సంఘాల్లో రుణాల ద్వారా కుటుంబావసరాలు తీర్చుకోవచ్చని భావించిన మహిళలకు నిరాశ ఎదురవుతోంది. సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతి కారణంగా రుణాలకు అదనంగా డబ్బు చెల్లించాల్సి రావడంతోపాటు రుణాలూ మంజూరవ్వని దుస్థితి ఏర్పడింది. మొత్తంగా పేదల మహిళలను లక్షాధికారులను చేస్తామనే పాలకుల ప్రకటన ఏమోగాని ఇతరు తప్పులు వీరికి చుట్టుకుని ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది.

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటైన డ్వాక్రా గ్రూపులు దాచేపల్లి మండలంలోని 14 పంచాయతీల పరిధిలో 845 వరకు ఉన్నాయి. ఒక్కో గ్రూపునకు 10 మంది చొప్పున 8450 మంది ఆయా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. దాచేపల్లి నగర పంచాయతీలో 750 గ్రూపులు ఉండగా వీటిల్లో 7500 మంది సభ్యులున్నారు. వీరికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం, వాటిని తిరిగి చెల్లించేలా చూడడం, పొదుపును ప్రోత్సహించడం కోసం కొన్ని గ్రూపులకు ఒకరు చొప్పున గ్రామాల్లో అయితే వీవోఏ (యానిమేటర్)లు, పట్టణాల్లో అయితే ఆర్‌పిలు ఉంటారు. ప్రస్తుతం మండలంలో 22 మంది యానిమేటర్లు, 21 మంది ఆర్‌పిలు ఉన్నారు.

డ్వాక్రా గ్రూపులకు బ్యాంకు లింకేజీ రుణాలతోపాటు గ్రూపు సభ్యులంతా కలిసి తీర్మానించిన ఒకరిద్దరికి స్త్రీనిధి ద్వారా ప్రత్యేక రుణాలిస్తారు. గ్రూపుల తమ తీర్మానాన్ని విఒఎ, సిసిలకు అందిస్తే దాన్ని వారు ఎంపిఎంకు అందజేస్తారు. ఎంపిఎం ధ్రువీకరిస్తే స్త్రీనిధి ద్వారా రుణం మంజూరవుతుంది. అయితే వీటిని తిరిగి చెల్లించే సందర్భంలో కొంతమంది విఒఎలు, ఆర్‌పిలు రసీదు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. ఈ కారణంగా నగదును వారు బ్యాంకులో జమ చేస్తున్నారా? లేదా? అనేది సభ్యులకు తెలియడం లేదు. అధికారుల పర్యవేక్షణా లేకపోవడంతో కొందరు చేసిన తప్పులు డ్వాక్రా గ్రూపులన్నింటికీ ఇబ్బందిగా మారుతున్నాయి.

అదనంగా వసూలు

మండలంలో రెండేళ్లుగా స్త్రీనిధి రుణాల మంజూరు నిలిచిపోవడంతో ఇటీవల కొంతమంది మహిళలు స్త్రీనిధి కార్యాలయంలో అధికారులను సంప్రదించారు. కొన్ని గ్రూపుల వారు రుణాలు చెల్లించని కారణంగా అందరికీ నిలిపేసినట్లు చెప్పారు. మరోవైపు కొన్ని గ్రూపులు తాము చెల్లించాల్సిన కిస్తీలకంటే రెండు మూడు నెలలు అదనంగా చెల్లించినట్లు తెలిసింది. స్త్రీ నిధి రుణం తీస్తుకున్న వారు ప్రతినెలా కిస్తీని తొలుత గ్రామ సమాఖ్యలో చెల్లిస్తారు. అక్కడి నుండి ఆ మొత్తం సెర్ప్‌కు బదిలీ అవుతుంది. ఇక్కడే కొంతమంది మేనేజర్లు, సిసిలు కలిసి అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఒకరి సొమ్ము మరొకరి పేర..

ఒక గ్రామంలో 30-40 వరకు డ్వాక్రా గ్రూపులు ఉంటాయి. ఒక్కో గ్రూపు నుండి నలుగురు చొప్పున 10 గ్రూపుల నుండి 40 మంది స్త్రీ నిధి రుణాలు తీసుకుంటారు. వీరిలో ఐదు గ్రూపుల్లోని వారే ప్రతినెలా కిస్తీని చెల్లిస్తారు. మిగతా ఐదు గ్రూపుల వారు అసలు చెల్లించరు. ఈ క్రమంలో ప్రతినెలా చెల్లించేవారి నగదును రెండు మూడు నెలలపాటు వారిపేరుతో కాకుండా చెల్లించని వారి పేరున మేనేజర్, సిసి స్థాయి అధికారులు జమ చేస్తున్నారని, అయితే ఈ విషయం సభ్యులకు తెలియకుండా వారికి ఏవేవో లెక్కలు చెప్పి ఎక్కువ నెలలు కట్టిస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రూపులకూ స్త్రీనిధి రుణాలు నిలిచాయి. గతంలో ఇక్కడ పనిచేసిన సిసిలు, ఎపిఎంలు బదిలీ అవ్వగా ప్రస్తుతం పని చేస్తున్నవారు ఈ విషయాలను పట్టించుకోవడం లేదు. దీంతో తాము రుణాలు పొందలేకపోతున్నామని, అత్యవసరాలకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోందని డ్వాక్రా మహిళలు ఆవేదనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి తమకు రుణాలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

కౌన్సిలర్లను తీసుకెళ్లామంటూ అసత్య ప్రచారం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పోలీసులపై అసత్య ప్రచారాలు చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ వెంకటరావు హెచ్చరించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికకు కౌన్సిలర్లు హాజరు కాకపోవడం, తగినంత కోరం లేకపోవడంతో ఎన్నికను 17వ తేదీకి ఎన్నికల కమిషన్ వాయిదా వేసిందని చెప్పారు. అయితే కౌన్సిలర్లను పోలీసులే తీసుకువెళ్తున్నారంటూ వైసిపికి చెందిన కొందరు నాయకులు అసత్య ప్రచారాలు చేశారని, వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజకీయాల్లోకి పోలీసు వ్యవస్థను తెచ్చి సోషల్ మీడియాలో కూడా వీడియోలు పెడుతున్నారని అన్నారు. పిడుగురాళ్ల చెందిన కౌన్సిలర్ బాలకాశి పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళితే పోలీసులు తీసుకెళ్లారంటూ అతని భార్య సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారని, అయితే తర్వాత కౌన్సిలర్ బాల కాశి.. తనను ఎవరు తీసుకెళ్లలేదని పని నిమిత్తం వేరే ప్రాంతానికి వచ్చానని, పని అయిపోయిన వెంటనే ఇంటికి వెళ్తానని వీడియోను సోషల్ మీడియాలో పెట్టాడని తెలిపారు. పోలీసులు అక్రమంగా తీసుకెళ్తున్నారు అంటూ కౌన్సిలర్ జూలకంటి రజని భర్త శ్రీనివాస్‌రావు సోషల్ మీడియాలో ప్రచారం చేశారని, అతను గతంలో పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయానికి అధ్యక్షులుగా ఉన్న సమయంలో రెండు కిలోల వెండిని అతను వద్దే ఉంచుకున్నాడని, ఆ కేసులో పురోహితుని ఫిర్యాదుతో మాట్లాడేందుకు స్టేషన్‌కు పిలిపించగా దీనికీ రాజకీయ రంగు పూస్తున్నారని చెప్పారు. వైసిపి కౌన్సిలర్లు కిడ్నాప్ అయినట్లు తమకు ఫిర్యాదులేమీ రాలేదన్నారు.

తప్పుడు వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు : పిడుగురాళ్ల సిఐ



కెఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం



ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజా సమస్యలపై పోరాడే, ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈనెల 27న పోలింగ్ నేపథ్యంలో లక్ష్మణరావుకు మద్దతుగా శుక్రవారం పట్టణంలోని 21వ వార్డులో కరపత్రాల పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. పలు సంఘాల నాయకులు డి.వెంకటేశ్వరరావు, డి.పుల్లారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని పలు పాఠశాలల్లో లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఎమ్మెల్సీగా నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారానికి లక్ష్మణరావు కృషి చేశారని నాయకులు గుర్తు చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని పోరాడారన్నారు. అన్ని రంగాల ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి చేశారన్నారు. చట్టసభలు, ప్రభుత్వ వేదికలపై సమస్యలను ప్రస్తావించడంతోపాటు ప్రత్యక్ష ఉద్యమాల్లోనూ పాల్గొన్న కెఎస్ లక్ష్మణరావుకు ఓటేయాలని కోరారు. నాయకులు ఎం.మోహన్‌రావు, బి.రసింహారెడ్డి, జి.రవిబాబు, బి.సూరిబాబు మొహిద్దీన్‌వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



పిడిఎఫ్ అభ్యర్థి కేసు లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రెంటపాళ్లలో ప్రచారం చేశారు. గ్రామసచివాలయం, యూనియన్ బ్యాంక్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఓట్లు అభ్యర్థించడంతోపాటు గ్రామంలోని పట్టభద్ర ఓటర్ల ఇళ్లకెళ్లి మద్దతు కోరారు. నాయకులు ఎం.నరసింహారావు, భగత్, డి.అమూల్య పాల్గొన్నారు.

విఐటిలో 'ఇన్నోవేషన్, సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్ ఎరా' సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయం లోని, విఐటి స్కూల్ ఆఫ్ బిజినెస్,న్యూకాజిల్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), హెరియట్-వాట్ విశ్వవిద్యాలయం (యుకె), బర్మింగ్‌హామ్ సిటీ విశ్వవిద్యాలయం (యుకె) సంయుక్త సహకారంతో ఇన్నోవేషన్ సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్ ఎరా అనే అంశంతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. సదస్సులో నేటి డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్, సుస్థిరత లక్ష్యాలపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, సాంకేతిక సెషన్, ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహిస్తారు. వ్యాపార వృద్ధి, పర్యావరణ సామర్థ్యం రెండింటినీ ప్రోత్సహించే అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు, ఆదర్శప్రాయమైన పద్ధతులను అన్వేషించడానికి ఈసదస్సు ఎంతగానో ఉపయోగపడుతుంది. సదస్సుకు హాజరైన అతిధులకు, విద్యార్థులకు, డాక్టర్ అరుణ్‌కుమార్ శివకుమార్(డీన్ ఇన్‌చార్జి, విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్) స్వాగతం పలికారు. సదస్సులో 11టెక్నికల్ సెషన్‌లలో మొత్తం 128 పేపర్లు సమర్పించనున్నారు. డాక్టర్ మధుస్మిత మొహంతి (కన్వీనర్, ఐసిఐఎస్ డి'25)సదస్సు ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ముఖ్య అతిథి డాక్టర్ ప్రవాకర్ సాహూ (సీనియర్ సలహాదారు - ఆర్థిక శాస్త్రం, ఆర్థిక శాఖ, నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం) మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనిక విధానం స్వర్ణాంధ్ర కేంద్రం ప్రభుత్వం వికసిత్ భారత్ 2047కు ఎలా అనుగుణంగా ఉందో వివరించారు.విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటారెడ్డి మాట్లాడుతూ అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో చేసుకున్న ఎంఒయులు విశ్వవిద్యాలయానికి తలమానికమని ప్రశంసించారు. ప్రొఫెసర్ డాక్టర్ ఫ్రాన్సిస్కో పోలూచి (న్యూకాజిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా) మాట్లాడుతూ ప్రస్తుత వ్యాపారదృక్పథంలో జరుగుతున్న సాంకేతిక పరివర్తన గురించి సమావేశంలో ప్రసంగించారు. నేటి అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి ఆవిష్కరణ, స్థిరత్వం అనివార్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ డాక్టర్ఎడ్వర్డ్ స్వీనీ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డీన్, ఎడిన్‌బర్గ్ బిజినెస్ స్కూల్, హెరియట్-వాట్ యూనివర్సిటీ, యుకె) మాట్లాడుతూ సాంకేతిక ఆవిష్కరణలను స్వీకరించడం ద్వారా వ్యాపార స్థిరత్వంపై ప్రసంగించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో అవలంబించాల్సిన స్థిరమైన విధానాలను గురించి వివరించారు. పాలసీ, రిస్క్ మేనేజ్‌మెంట్‌తో కూడిన ఆవిష్కరణల స్థిరత్వాన్ని నిర్దేశించటానికి ఈ సదస్సు ఉపయోగపడుతుంద ఆయన చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర ధూలీ (డీన్- రీసెర్చ్, విఐటి విశ్వవిద్యాలయం), డాక్టర్ రాఘ వేంద్ర (అసోసియేట్ డీన్, విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్), డాక్టర్ కె ఎఆస్రార్ అహ్మద్, డాక్టర్ సుహైల్ అహ్మద్‌భట్, డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ముఖీత్ మాజ్, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న అతిథులు



కవాతులో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

క్రమశిక్షణతోపాటు సమన్వయం పెంచేందుకు కృషి

గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాశక్తి తెనాలి

శాఖా పరంగా సిబ్బందిలో శారీరక ధవత్వం మానసిక స్థిరత్వం క్రమశిక్షణ కోసమే పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. పట్టణంలోని స్థానిక వి ఎస్ ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల మైదానంలో శుక్రవారం తెనాలి డిఎస్పీ బి జనార్ధనరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ పరేడ్ నిర్వహించారు. కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ, ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి దీక్ష పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీక రించారు. ఆర్.ఎస్.ఐ సంపంగిరావు సెరిమోనియల్ పరేడ్ కమాండర్‌గా పరేడ్ నిర్వహించిన అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణ పెంపొందించే దుకు సాధారణంగా పెరేడ్ నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఏఆర్ సిబ్బందితో పెరేడ్ నిర్వహిస్తున్నామని, ఇకనుండి సివిల్ పోలీస్ సిబ్బందికి కూడా పెరేడ్ నిర్వహించి క్రమశిక్షణతో పాటు సిబ్బంది మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఆటో డ్రైవర్లతో సమావేశం

పెరేడ్ నిర్వహణ అనంతరం ఎస్పీ సతీష్ కుమార్ ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణికులతో వ్యవహరించాల్సిన తీరు, తెలుసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు. పోలీసులకు, శ్రామికులకు ప్రతీకైన కాకి డ్రెస్ విలువలను కాపాడాలన్నారు. ఆటో యజమానుల వివరాలతో పాటు తమ వివరాలను డ్రైవర్ సీట్ వెనుక భాగంలో పొందుపరచాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పి ఎ హనుమంతు, ట్రైనింగ్ ఎస్పి దీక్ష, సి.ఐ లు వి మల్లికార్జునరావు, కె రాముల నాయక్, ఎస్ రమేష్ బాబు ఎ.ఆర్ సి.ఐ లు ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



విలియం కేసరిని సత్కరిస్తున్న చైర్మన్, కళాశాల బృందం

ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డి విద్యార్థులు ఫ్రెషర్స్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మారుతున్న నేటి సమాజంలో ఫార్మసిస్టులుగా రాణించడం సవాలుతో కూడుకున్నదనీ, నిరంతరం అధ్యయనం, వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తెస్తూ కష్టపడి పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయని ఆంధ్ర ప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విలియం కేరీ ప్రసంగించారు. సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలనూ, తాము నేర్చిన విద్యాంశాలను జూనియర్లతో పంచుకోవడం మంచి సంప్రదాయంగా చెబుతూ తెలుసుకున్న అంశాలకు సృజనను జోడించి, కొత్త ఆవిష్కరణలకు దోహద పడితే విజయం సాధించవచ్చని ఏఎస్ఎన్ విద్యా సంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలకు దూరంగా పలువురికి ఆదర్శంగా విలువలతో కూడిన జీవనవిధానం సాగించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, ఫార్మా డి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కళాశాల, పి.జి రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'హైపర్ వాలెంట్ అయోడిన్ మీడియేటర్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఐసోబెంజోఫ్యూరనూన్స్, ఐసో క్రొమోమోన్స్' అనే అంశంపై శుక్రవారం జాతీయ స్థాయి వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌లో రీసోర్స్ పర్సన్‌గా పోస్ట్రాల్ రీసెర్చ్ సైంటిస్ట్, చైనా డాక్టర్ గౌతమ్ కొమ్మూరు పాల్గొన్నారు. మానవ జీవితంలో రసాయన శాస్త్ర ప్రాముఖ్యత చాలా కీలకంగా ఉంటుందని, అయోడిన్ బెంజొ కాంపౌన్డ్లును ఔషధాలలో వేరే మెడికల్‌తో కలిపి ఉపయోగకరంగా చేయవచ్చునని చెప్పారు. విద్యార్థులు వైద్య పరిశ్రమలో ప్రవేశించి శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని, దేశానికి నూతన ఔషాధలు కనిపెట్టాలని సూచించారు.ఈవెబినార్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, రసాయన శాస్త్ర విభాగాధిపతి ఎంఎల్ఎస్.రాజగోపాల్, అధ్యాపకులు షేక్ సల్మాసుల్తానా, 250 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో ఎస్ఆర్ఎం విద్యార్థులు సత్తా



అఖిల భారత అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో సత్తా చాటిన ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అమరావతిలోని వీఐటీ యూనివర్సిటీలో ఈ నెల 11,12 తేదీల్లో జరిగిన అఖిల భారత అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు సత్తా చాటి పలు క్రీడల్లో విజేతలుగా నిలిచారు. పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం జట్టు విజేతలుగా నిలిచి రూ.30 వేల ప్రైజ్ మనీని గెల్చుకున్నాయి. మహిళల బాడ్మింటన్ పోటీల్లోనూ ఎస్ఆర్ఎం జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.10 వేల నగదు పారితోషికాన్ని, ట్రోఫీని కైవసం చేసుకుంది. బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ పోటీల్లో ఇదే యూనివర్సిటీకి చెందిన క్రీడాకారులు రన్నర్స్‌గా నిలిచారు. వాలీబాల్ ఫైనల్ పోటీల్లో ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన మేల్, ఫిమేల్ జట్లు రన్నర్స్‌గా నిలిచి రూ.31 వేల నగదు బహుమతిని దక్కించుకున్నాయి. పురుషుల బాస్కెట్బాల్ పోటీల్లో ఎస్ఆర్ఎం జట్టు రన్నర్స్‌గా నిలిచి రూ. 15000 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను దక్కించుకుంది. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకూ వడ్డమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో కూడా ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. యోగా, వాలీబాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో విద్యార్థులు రన్నర్ గా నిలిచి మొత్తం రూ. 60 వేల నగదు పారితోషికాన్ని గెల్చుకున్నారు. చెస్, 100 మీటర్ల పరుగు పందెంలోనూ ఇక్కడి విద్యార్థులు రజిత పతకాలను కైవసం చేసుకున్నారని యూనివర్సిటీ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి పేర్కొన్నారు. యూనివర్సిటీ కోచులు వంశీ, శ్రీనాథ్, షేక్ పిరోజ్లు క్రీడా జట్లకు మేనేజరుగా వ్యవహరించారు. విజేతలను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్‌ఛాన్సలర్ ఆచార్యమనోజ్‌కుమార్ఆరోరాప్రశంసించారు.



మాట్లాడుతున్న ఎంపిపి పద్మావతి

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

గుంటూరు ఎంపిపి ఇంటూరి పద్మావతి

ప్రజాశక్తి-గుంటూరు

మండల పరిధిలో ఇప్పటికే మంజూరై ప్రారంభమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గుంటూరు రూరల్ మండల ఎంపిపి ఇంటూరి పద్మావతి అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో గుంటూరు రూరల్ మండలం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున్న కొత్త తీర్మానాలు చేయటం సాధ్యం కాదని, కావున ఇప్పటికే ప్రారంభించిన పనులు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి పథకం కింద రానున్న ఆర్థిక సంవత్సరంలో పొలంలో గుంటలు (ఫార్మ్ పాండ్స్), ఇంటింటికి ఇంకుడు గుంతలు, పశువుల షెల్టర్లు, రైతులకు గడ్డి పెంపకం, పళ్ల తోటలుతో పాటు కూలీలకు వేతనాలు కల్పించంటంపై చర్చించారు.రాబోయే వేసవిలో మూడు నెలలపాటు గ్రామాలలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు, పారిశుద్యం మెరుగుదలకు ఎంపిడిఒ బండి శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. వేసవిలో తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఇఒ.పిఆర్‌డి శ్రీనివాసరావు, ఏఒ విద్యాసాగర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జనం కోసం కెవి పూర్ణచంద్రరావు, కాజా సాంబశివరావు త్యాగాలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసి, పనిచేసిన కె.వి పూర్ణచంద్రరావు, కాజా సాంబశివరావు ధన్య జీవులని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో అమర జీవులు కేవీ పూర్ణచంద్రరావు 14వ వర్ధంతి, కాజా సాంబ శివరావు 16వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఉదయం కుంచనపల్లిలో నల్లపు కిషోర్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అఖిలభారత సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి జొన్న శివశంకరరావు, కె.వి పూర్ణచంద్రరావు చిత్రపటానికి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కాజా సాంబశివరావు చిత్రపటానికి అమ్మి శెట్టి రంగారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ తాడేపల్లి, మంగళగిరి ప్రాంతాలలో కె.వి పూర్ణచంద్రరావు వ్యవసాయ కార్మిక సంఘం, యువజన సంఘం నాయకునిగా సంఘం బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కుంచనపల్లిలో ఫ్యాక్షన్ ఘర్షణలు నేపథ్యంలో కాజా సాంబ శివరావు కుటుంబం మొత్తం సిపిఎంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. రైతు సమస్యలపైన, వ్యవ సాయ కార్మికులకు కూలి రేట్లు పెంచే విషయంలో సాంబ శివరావు కృషి మరువలేనిదని ఆయన అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి ఎర్ర జెండా చూపిన బాటలో ప్రజా సమస్యల కోసం పనిచేసిన కె.వి పూర్ణచంద్రరావు చివరి వరకు పని చేశారని అన్నారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ ప్రజల కోసం నికరంగా నిలబడి పనిచేసే ఎర్రజెండా చూపిన బాట లో పనిచేసిన కె.వి పూర్ణచంద్రరావు, సాంబశివరావు స్ఫూర్తి తో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ ఒకటవశాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, రెండవ శాఖ కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు సిపిఎం నాయకులు పల్లె భార్గవ్, సింగంశెట్టి రవికిషోర్, చుక్కశ్రీనివాసరావు, చుక్కా బ్రహ్మదేవుడు, కాజా కాశీ రాంబాబు, కాజా సుబ్రహ్మణ్యం, కాట్రగడ్డ ఆంజనేయులు, రాజ్యలక్ష్మి కాజా సాంబశివరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు



ప్రతి వేతనదారునికీ వందరోజుల పనిదినాలు

ప్రజాశక్తి- మాచర్ల
ప్రతి వేతనదారుకూ నిర్దిష్ట వేతనం అందాలని.. వందరోజులు పని దినాలు కల్పించాలని గురజాడ క్లస్టర్ ఏపీడీవోసీ కె.మల్లికార్జునరావు తెలిపారు. మాచర్ల మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం క్లస్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో పని చేస్తున్న ఉపాధి వేతనదారులకు కనీస వేతనం అందేలా చూడాలని సూచించారు. చేపట్టబోయే పనులపై చర్చించారు.



సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ప్రజాశక్తి- మాచర్ల
సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గిరిజన ప్రజా సమాఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు నూన్నావత్ రంగానాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు రంగరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రంగనాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని ప్రతి తండాలో ఈనెల 15వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించి అధికారికంగా నిర్వహించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో శ్రీనునాయక్, ముదావత్ బాలోజి నాయక్, సర్దార్ నాయక్, శంకర్ నాయక్, మూదావత్ మంత్రునాయక్, రమావత్ కృష్ణానాయక్ తదితరులున్నారు.



మహిళలకు సరోజినిదేవి ఆదర్శం

ప్రజాశక్తి-నాదెండ్ల
జాతీయ మహిళా దినోత్సవం, సరోజినీ దేవి జయంతి వేడుకలను మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఐద్వా సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చాగంటి అమరమ్మ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సరోజినీ దేవి ఎంతగానో తోడ్పడ్డారని చెప్పారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, రోటరీ క్లబ్ సభ్యులు తోటకూర వెంకటనారాయణ, జగన్నాథమ్మ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-బెల్లంకొండ: కండిపాడు గ్రామంలో శుక్రవారం వరిలో మేలైన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయకులు కె.ప్రసాదరావు పాల్గొన్నారు.





సంజీవయ్యకు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2వ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నరసరావుపేట కలెక్టరేట్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీఓలు కె.మధులత, రమాకాంత్ రెడ్డి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దామోదర సంజీవయ్య చిత్ర పటానికి ఎస్‌పీ కె.శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద మృతి చెందిన ఆవుతో ఆందోళన చేస్తున్న గోశాల నిర్వాహకుడు

గోశాలకు డీకే పట్టా ఇవ్వాలని..

మృతి చెందిన ఆవుతో తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-దాచేపల్లి
గోశాలకు డీకే పట్టా ఇవ్వాలని మృతి చెందిన ఆవుతో తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం మాతాపితా గోశాల నిర్వాహకుడు పసువులేటి పిచ్చయ్య ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ.. 2021లో గోశాల నిర్వహణ నిమిత్తం మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి తహసీల్దారు కేటాయించారని తెలిపారు. అప్పటి నుంచి సదరు భూమిలో గోశాల నిర్మాణం చేసుకోవడానికి.. డీకే పట్టా ఇవ్వాలని.. ఎన్నిసార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదని వాపోయాడు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఆవుకు తాగేందుకు నీరు లేక, నిలువ నీడ లేక చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం కేటాయించిన స్థలానికి డీకే పట్టా ఇచ్చే వరకు ఇక్కడ నుంచి కదలేదీ లేదని స్పష్టం చేశాడు. విషయం తెలుసుకున్న తహసల్దార్.. కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నుంచి హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పిచ్చయ్యతో మాట్లాడి ఆవుకు అంత్యక్రియలు నిర్వహించారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమరావతి
మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి స్వచ్ఛంద సంస్థలు చేయూతను అందించడం అభినందనీయమని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జన చైతన్య సమితి నైపుణ్య శిక్షణ కేంద్రంలో టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్)సంస్థ సహకారంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నాట్స్ సంస్థ శిక్షణ పొందిన మహిళలకు మిషన్లు పంపిణీ చేయడం



కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

అభినందనీయమన్నారు. పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం(యుఎస్ఏ)నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ నాట్స్ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని, శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి దేవిరెడ్డి కిరణ్మయి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికి చేయూతనందించడానికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, అన్నవరం స్టాలిన్ బాబు, ఎంపీపీ మేకల హనుమంతరావు, మండల టిడిపి అధ్యక్షులు మల్లాది విష్ణు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి వెంకటేశ్వరరావు,మండల టిడిపి నాయకులు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను, పదిమంది మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే ప్రవీణ్, రామకృష్ణ, కిరణ్మయి పంపిణీ చేశారు.

రైతు వివరాలు నమోదు తప్పనిసరి..

ప్రజాశక్తి-ఈపూరు
మండలంలో వ్యవసాయ భూములు ఉన్న రైతులంతా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) చేయించుకోవాలని ఏవో రామినేడి రామారావు శుక్రవారం తెలిపారు. రైతు నమోదు చేయించుకోవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పథకాలు, పంట రుణాలు పొందవచ్చన్నారు. రైతులు ఆధార్ కార్డు జిరాక్స్, పొలం పాస్ బుక్, వన్‌బీ, ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్‌ను తీసుకొని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఆయన కోరారు.
ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ ఆధారిత పథకాలు పొందేందుకు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేర్లును నమోదు చేసుకోవాలని మాచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో విలేకర్లతో ఏఓ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా మీ రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ(రైతు నమోదు)ను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రీలో పేర్లు ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వాలిచ్చే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పథకాలు, పంట రుణాలు తదితర వ్యవసాయాధారిత పథకాలు వర్తింప చేయనున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి రైతుకు 11 నెంబర్ల యూనిక్ కోడ్‌ను కేంద్రప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ ఐడీని ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఆర్థిక సేవలను కూడా పొందవచ్చునన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన ఆధార్ కార్డు జిరాక్స్, పొలం పాస్ బుక్ 1బీ, ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకొని త్వరితగతిన మీ రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీని నమోదు చేసుకోవాలని కోరారు.



అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నరసరావుపేట ప్రాజెక్టులో పని చేస్తున్న 40 మంది అంగన్వాడి కార్యకర్తలకు నరసరావుపేట మండలంలోని శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూలు లో 3 రోజుల పాటు పోషన్ భీ పడాయి భీ పై జరుగుతున్న శిక్షణ తరగతులు 2 వ రోజైన శుక్రవారం కొనసాగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలకు వివిధ అంశాలపై ఐసీడీఎస్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు ప్రధానంగా అంగన్వాడీ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించేలా వివిధ అంశాలను వివరిస్తున్నారు. విధులలో నైపుణ్యం పెంపొందించడం.. నూతన విద్యా విధానం ప్రకారం సాక్ష్యం 2.0 కేంద్రాల నిర్వహణ తీరు గురించి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, 1000 రోజుల సంరక్షణ, పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం, పిల్లలను సంరక్షించడం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను కేంద్రాల్లో కచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది. తద్వారా కేంద్రాల్లో మెరుగైన ఫలితాలను సాధించాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. దీనిద్వారా గర్భిణులు, పిల్లల్లో రక్తహీనత నివారణ, ఆరోగ్యకరమైన సమాజం ప్రధాన ఉద్దేశం.

భవిష్యత్తు అభివృద్ధికి డేటా ఆధారిత పరిపాలన కీలకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

"ఆధునిక పరిపాలన, వ్యాపార వ్యూహాల్లో డేటా కీలకమైన స్థానం కలిగి ఉందనీ, విశ్లేషణలు, కృత్రిమ మేథస్సును సద్వినియోగం చేసుకునే సామర్థ్యం గల సంస్థలే భవిష్యత్తులో విజయాన్ని సాధిస్తాయి" అని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, సర్వే సెటిల్ మెంట్, భూపరిపాలన) ఆర్.పీ. సిసోడియా అన్నారు. "బిజినెస్ అనలిటిక్స్, ఇంటెలి జెన్స్‌లో పురోగమనలు" అనే అంశంపై ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు సిసోడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అధునిక సాంకేతిక పరిపాలన సాగుతోందని, ప్రతి ఒక్కరూ దానిని అందిపుచ్చు కోవాలని కోరారు. సిసోడియా ప్రసంగిస్తూ డేటా ఆధారిత నిర్ణయాల ప్రాముఖ్యతను వివరించారు. డేటా ఆధారిత భవిష్యత్తుకు

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా



విద్యార్థులు, నిపుణులను సిద్ధం చేయడం అవసరమనీ, డేటా వినియోగంలో నైతికత అత్యంత కీలకమైన అంశమని అన్నారు. సదస్సుకు అధ్యక్షత వహిం చిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి అచార్య కె. గంగాధర రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం బిజినెస్ అనలిటిక్స్ పరిశోధన, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. సదస్సు డైరెక్టర్, వాణిజ్య, వ్యాపార పరిపాలన విభాగాధిపతి అచార్య రామినేని శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ వ్యాపార వ్యూహాలలో డేటా విశ్లేషణ ప్రాధాన్యతను వివరించారు. ఐఐఎం విశాఖపట్నంకు చెందిన అచార్య విజయ భాస్కర్ కీలకోపన్యాసం చేస్తూ బిజినెస్ ఇంటెలిజెన్స్‌లో ఎఐ, మెషిన్‌లెర్నింగ్ పెరుగుతున్న ప్రభావాన్ని వివరించారు. ఐఐఎం రాయ్‌పూర్‌కు చెందిన వర్ష మామిడి, మేధో సంపత్తి హక్కులు, డేటా విశ్లేషణ అనుసంధానంపై మాట్లాడారు. ఐపీఈ హైదరాబాదు డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి, భవిష్యత్తు అంచనాల ప్రాముఖ్యతను వివరిస్తూ, వివిధ పరిశ్రమల్లో దీని వాస్తవ ఉపయోగాలను తెలియజేశారు. వ్యాపార విశ్లేషణలో ఆధునిక సాంకేతికతల పాత్ర, పెద్ద డేటా నిర్వహణలో సవాళ్ళపై సదస్సులో చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ రత్న కిషోర్ పాల్గొన్నారు.



మంత్రిగారూ స్పందించండి...!

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి స్పందించాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారానికి 73వ రోజుకి చేరుకున్నాయి. దీక్షలో టి.దుర్గాభవాని, ఈ సారమ్మ, షేక్ ఇమాం బి, వి రిబ్కా, వి సామ్రాజ్యం, మరియమ్మ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కే స్టీవెన్, కె ఆదినారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, బి అంకయ్య, వై యహూ శోవ, షేక్ ఖాసిం, షేక్‌ఆరిఫ్, డి నాగేశ్వరరావు, ఎం సాంబ శివరావు, ఎన్ సుబ్బారావు, ఏకోటేశ్వరరావు, డి మాణిక్యరావు, ఆర్ శివ



వేణుగోపాలస్వామిని అభినందిస్తున్న వైసిపి నాయకులు

వేణుగోపాలస్వామికి అభినందనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సూచన మేరకు వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా ఎంపికైన బురముకు వేణుగోపాలస్వామి రెడ్డిని క్రిస్టియన్ పేటలోని ఆయన కార్యాలయంలో పలువురు కలిసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.దేవిద్రాజు, ఎం.ప్రకాష్, సిహెచ్ శ్రీనివాస్ మధు, గంజి షణ్ముఖ పాల్గొన్నారు.



పత్రికను ఆవిష్కరిస్తున్న దేవస్థానం ఈవో, అధికారులు

శివరాత్రి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి మంగళగిరి

ఈనెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగే శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం శివాలయం ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్ర ప్రసాద్, దేవస్థానం ఈవో జేవి నారాయణ, శివాలయం మాజీ చైర్మన్ బి.కోటేశ్వరరావు, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏ. రామకృష్ణారెడ్డి, టి.శ్యామ్ సుందర్ శాస్త్రి పాల్గొన్నారు.



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న షేక్ రషీద్

క్రికెటర్ రషీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు


ప్రజాశక్తి - పెదకాకాని

భారత జట్టు తరుపున అండర్-19 జట్టులో తన ప్రతిభ కనబరచి ఐపియల్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో రాణించిన తెలుగుతేజం షేక్ రషీద్ శుక్రవారం పెదకాకానిలోని బాజి బాబా వారిని దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తనకు మరిన్ని అవకాశాలు రావాలని దేశానికి మంచి పేరు తేవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలియజేశారు.

దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి మంగళగిరి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు శుక్రవారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగాయి. సంజీవయ్య చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కే జీవన్ సాగర్, గుంటూరు జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్ర పున్నారావు, పట్టణ ఉపాధ్యక్షులు దామర్ల వీరప్రసాద్,



సంజీవయ్యకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కె చిన్న రత్తయ్య, వి గిరిధర్, శివాజీ పాల్గొన్నారు.

కల్తీ ఆహార పదార్థాలు వాడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి, పెదనందిపాడు

ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ట్రయనర్ కె ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫుడ్ సేఫ్టీ పై శుక్రవారం స్థానిక పెదనందిపాడు కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్ లో వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణా కార్యక్రమం జరి గింది. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుము విధించటం జరుగుతుందన్నారు. కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహాని జరిగితే రూ.10 లక్షల జరిమానా



వ్యాపారులతో మాట్లాడుతున్న ప్రవీణ్ కుమార్

చెప్పారు. ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ జాషువా, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి తెనాలి పైపులైన్ల మరమ్మతులు కారణంగా శనివారం పట్టణంలో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని కమిషనర్ బి శేషన్న తెలిపారు. పట్టణంలోని 1 నుంచి 20, 35 నుంచి 40 వార్డులలో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

ఉప్పలపాలో రెండవ రోజు పోషణాభీ పడాయిభీ

ప్రజాశక్తి,పెదనందిపాడు: మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోషణాభీ పడాయిభీ మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం రెండవ రోజు సమావేశం జరిగింది. పెదనందిపాడు సిహెచ్‌ఓలు టి.ప్రవల్లిక, బి లావణ్య మాట్లాడుతూ వందరోజుల సంరక్ష, అనుబంధ పోషకాహారం, 0-6 సంవత్సరముల లోపు పిల్లలలో జరిగే అభివృద్ధి గురించి వివరించారు. శారీరక, మానసిక సాంఘిక అభివృద్ధి, ఉద్వేగాభివృద్ధి, భాషాభివృద్ధి, సృజనాత్మకత గురించి వివరించారు. తల్లిపాల ఆవశ్యకత గురించి, ఆరు నెలల లోపు పిల్లలు కేవలం తల్లిపాలే ఆహారంగా తీసుకోవాలని సూచించారు. అనుబంధ ఆహారం పిల్లలకు ఏడవ నెల నుంచి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ వై రాజ్యలక్ష్మి, వి అరుణ మండలలోని అంగన్వాడి టీచర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు కృషి

ప్రజాశక్తి దుగ్గిరాల

ప్రతి ఇంట మహిళను పారిశ్నామికవేత్తగా చూడాలని ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు) దిగ్విజయంగా అమలు జరిపే దిశగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టినదని డిఆర్‌డిఏ పిడి టివి విజయలక్ష్మి అన్నారు. మంగళగిరి నియోజక వర్గంలో కాంప్లెక్స్ ఏర్పాటుకు స్థల సేకరణ నిమిత్తం ఆమె శుక్రవారం దుగ్గిరాలకు వచ్చారు. తాసిల్దార్ స్థల సేకరణకు సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అన్ని సౌకర్యాలు(విద్యుత్తు నీరు) ఒకే చోట కల్పించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రూ. 4కోట్లతో ప్లాంటును ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆహార ఉత్పత్తు లతో పాటు యంత్రాల ద్వారా ఉత్పత్తులు చేపట్ట డానికి మహిళలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు సూపరింటెండెంట్ చంద్రమోహన్ ఈఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ ఏపిఎం జి సురేష్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధిలోని నడింపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం తడి, పొడిచెత్తపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. పంచాయతీ కార్య దర్శి మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు పొడి, తడి చెత్త తెలిసి ఉండాలన్నారు.విద్యార్థులు హానికరమైన చెత్త వస్తువుల పట్ల అవగాహన కలిగి వుండాలని తెలిపారు. గ్రామంలో రోడ్ల వెంట చెత్త వేయకూడదనీ, చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రలకు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం



తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సిబ్బంది, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

టైలర్స్‌డే వేడుకల పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పూల మార్కెట్ సెంటర్లోని అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన స్థానిక ఈద్గా షాదీ మహల్లో జరిగే టైలర్స్ డే వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు షేక్‌నాగుల మీరా వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు ఆవిష్క రించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, అసోసియేషన్ నాయకులు షేక్ రజాక్, నల్ల మోలు సుబ్రమణ్యం, తిరువీధుల భావన్నారాయణ, చాదరాసు పల్లి భాస్కరరావు, యం.శివబ్రహ్మం, టి. సాంబశివ రావు, ఎస్.కెఅలీ, ఎన్.యల్లమందరావు, టి. లక్ష్మణరావు పాల్గొన్నారు.

చెంచుపేటలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

ప్రజాశక్తి తెనాలి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని స్థానిక చెంచుపేట ఇందిరానగర్ యానాది కాలనీ, యడ్ల లింగయ్యకాలనీలో ఇంటింటి అవగాహన ర్యాలీ, కరపత్రాలను పంపిణీ చేశారు. దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ యుపిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఊరబిండి మహిత, ఆరోగ్య సిబ్బంది వంగల పున్నారెడ్డి, ఎ బాలచంద్రమౌళి, డి. మల్లేశ్వరరావు, డి శ్రీనివాసరావు, షేక్‌రషీద్, ఎ వేణుగోపాల్, షేక్ కరీముల్లా, కె తిరుపతమ్మ, కె.విజయ కుమారి, పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ నాయకులు

ఎన్ఆర్ఐ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆచార్య నాగార్జున యూనివర్సిటి శుక్రవారం విడుదల చేసిన 5వ సెమిస్టర్ వరీక్షా ఫలితాల్లో స్థానిక ఎన్.ఆర్.ఐ డిగ్రీ కళాశాల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భం గా శుక్రవారం కళాశాలలో అభినందన సభ నిర్వహిం చారు. విద్యార్థులనుద్దేశించి కళాశాల సిఇఓ సిహెచ్ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడాలన్న దృఢసంకల్పంతో ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ ఆల పాటి రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ యం లాజర్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

కొనసాగుతున్న చందూస్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు

కళాశాల అధ్యాపకుల కోసం జెకెసి కాలేజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చందూస్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది. శుక్రవారం కాలేజి క్రికెట్ మైదానంలో విజ్ఞాన్ యూనివర్సిటీ ఎఎన్‌యు జట్ల మధ్య జరిగిన పోటీలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన విజ్ఞాన్ యూనివర్సిటీ 19.2 ఓటర్లలో 169 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఎఎన్‌యు జట్టు 19.2 ఓవర్లలో 134 మాత్రమే చేసింది. దీంతో విజ్ఞాన్ జట్టు గెలుపొందింది. తర్వాత విట్ ఇంజినీరింగ్ కాలేజి, ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజి భీమవరం 'ఎ' జట్లు పోటీ పడ్డాయి. ఎస్ఆర్‌కెఆర్ జట్టు 20 ఓవర్లలో 125 పరుగులు చేయగా, తర్వాత బ్యాటింగ్ చేసిన విట్ జట్టు 120 పరుగులు చేసింది. ఐదు పరుగుల తేడాదితో ఎస్ఆర్‌కెఆర్ జట్టు విజయం సాధించింది. ఎస్ఆర్ఎం, ఈశ్వర్ ఇంజినీరింగ్ కాలేజి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్ఎం జట్టు 103 పరుగులు చేయగా, ఈశ్వర్ కాలేజి జట్టు 97 పరుగులు చేసింది. ఆరు పరుగుల తేడాతో ఎస్ఆర్ఎం జట్టు గెలిచింది.

ఆర్‌విఆర్ జెసిలో ఎఐసిటిఈ ఇన్నోవేషన్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు



ఇన్నోవేషన్ క్యాంప్ ఉత్తర్వులను చూపిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించటానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, మినిస్ట్రీ అఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త సహకారంతో దేశంలో ఒకేసారి 11 ప్రాంతాల్లో ఈనెల 17 నుండి 21 వరకు నిర్వహిస్తున్న ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ బూట్ క్యాంపులో భాగంగా సౌత్ రీజియన్ పరిధిలో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ఎంపికైందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం రూ.13లక్షల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పాల్గొని ఇన్నోవేషన్ క్యాంప్‌నకు కాలేజి ఎంపిక కావటంపై హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈకార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి పలు కళాశాలల విద్యార్థులు 350 మంది విద్యార్థులు పాల్గొంటారని, వారు రూపొందించిన వివిధ రకాల నూతన ఆవిష్కరణలను ప్రదర్శించి, నూతన అంకుర పరిశ్రమల స్థాపనలకు వారి ఆలోచనలను పంచుకోనున్నారని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాల కష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వీసీ డాక్టర్ కె.గంగాధర్, ఏఐసిటిఈ నుండి పర్యవేక్షకులు, నిపుణుల బందం, దేశ నలుమూలల నుండి పలువురు అంకుర పరిశ్రమల వ్యవస్థాపకులు హాజరు అవుతారని ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు.

మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు



ఎస్‌బిఐ వద్ద ధర్నాలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగాలకు నియామకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లపై మార్చి 24, 25వ తేదీల్లో బ్యాంకుల సమ్మె నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూని యన్స్ (యుఎఫ్‌బియు) నాయకులు తెలిపారు. సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నగరంపాలెం ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి గేటు వద్ద శుక్రవారం సాయంత్రం ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగ నియామకాలతోపాటు, వారానికి ఐదు రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు గుంటూరు మాడ్యూల్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజనల్ సెక్రెటరీ కె.ఆర్.వి జయకుమార్, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.కోటిరెడ్డి, యుఎఫ్‌బియు అడ్వజర్ పి.కిషోర్, ప్రెసిడెంట్ ఇ.రవిచంద్రారెడ్డి, జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సయ్యద్ భాషా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఎం.రాంబాబు, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు అందరూ సమ్మె విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేషనలైజేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

ప్రజాశక్తి-గుంటూరు



మీడియాతో మాట్లాడుతున్న ముత్యాలరావు, తదితర నాయకులు

మున్సిపల్ కార్మికులను రేషనలైజేషన్ పేరుతో ఆర్థిక ఇబ్బందులకు గురి చేయవద్దని, నగరంలో పెరిగిన జనాభా, విస్తీర్ణంకు అనుగుణంగా నూతనంగా పారిశుధ్య కార్మికులను నియమించాలని మున్సిపల్ కార్మిక సంఘాల జెఏసీ నాయకులు నగర కమిషనర్‌ను కోరారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెఏసీ నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసేందుకు వెళ్లిన కార్మిక సంఘాల నాయకులు ఇచ్చే వినతిపత్రం కూడా తీసుకోకుండా నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా తప్పుపట్టారు. 350 ఇళ్లకు ముగ్గురు పారిశుధ్య కార్మికులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని, కానీ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ 350 ఇళ్లకు ఒక్క కార్మికుడే పనిచేయాలని, ట్రాక్టర్‌కు ఇద్దరు కార్మికులు పనిచేయాలని చెబుతూ ఉన్న కార్మికులపై పని భారం మోపే చర్యలను వ్యతికిస్తున్నామన్నారు. గుంటూరు నగర పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకునేందుకు కార్మికులు, కార్మిక సంఘాలతో చర్చించకుండా కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించటం సరికాదన్నారు. రేషనలైజేషన్ పేరుతో కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేసే నిర్ణయానికి వ్యతిరేకంగా అవసరమైతే సోమవారం 17వ తేదీన విధులు నిలుపుదల చేస్తామని జేఏసీ నాయకులు అన్నారు. కార్మిక సంఘాలు, కార్మికులతో చర్చించి గుంటూరు నగరంలో పారిశుధ్యానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో సమిష్టి నిర్ణయాలు తీసుకోవాలని, ఏకపక్ష నిర్ణయాల వల్ల జరిగే అసౌకర్యానికి కమిషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. విలేకరుల సమావేశంలో సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, నాయకులు బందెల రవికుమార్, కోటిపల్లి వీరాంజనేయులు, గుంటూరు శానిటేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు వరికల్లు రవికుమార్, శానిటేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సోమి శంకర్రావు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతో లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాసంఘాల నాయకుల విస్తృత ప్రచారం




తాడేపల్లి లో ప్రజాసంఘాల నాయకులు ప్రచారం



దుగ్గిరాలలో



కాకుమానులో ప్రచారం నిర్వహిస్తున్న పాశం రామారావు, ప్రజాసంఘాల నాయకులు



మంగళగిరిలో



ఎర్రబాలెంలో

ప్రజాశక్తి - పెదనందిపాడు

27న జరగనున్న ఉమ్మడి గుంటూరు, కష్ణా జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె ఎస్ లక్ష్మణ్ రావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాకుమాను మండలంలో ప్రచారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, అంగన్వాడి సెంటర్‌లలో పట్టభద్రులను కలిసి లక్ష్మణ్ రావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. కాకుమాను మండల కేంద్రం, కొండపాటూరు, బి కే పాలెం, చిన్న లింగాయపాలెం, పాండ్రపాడు,లక్ష్మీపురం గ్రామాలలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతు, ప్రజా సంఘాలు బలపరిచిన లక్ష్మణరావు గెలుపు చారిత్రక అవసరమని చెప్పారు. మన ప్రాంత సమస్యలైన గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించాలని జరిగిన రైతుల ఆందోళనలో ప్రత్యక్షంగా పాల్గొని, వారి సమస్యలను శాసనమండలిలో లేవనెత్తారని తెలిపారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రులను కలిసి, ప్రజా వేదికల మీద తమ మద్దతు తెలియజేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అంగన్వాడీల సుదీర్ఘ సమ్మెలో మద్దతు తెలియజేసి వారి సమస్యల మీద ప్రభుత్వంతో చర్చలు జరిపారు అన్నారు. ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచే ప్రజల మనిషి లక్ష్మణరావు గెలుపు ప్రజల గెలుపని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు, నల్లమోతు రాజేంద్ర, పోపూరి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గెలుపును కోరుతూ తాడేపల్లి లో ప్రజాసం ఘాల కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. రజకుల బజార్, పద్మశాలి బజార్, వీరభద్ర స్వామి గుడి, బందావు బజార్, సుందరయ్య నగర్ 14,15 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే గడ్డన్న, బూరుగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, గాది సుబ్బారెడ్డి, కొట్టే కరుణాకర్, ఎస్.కె భాషా, బి రామారావు, కే ప్రభాకర్, బి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఎమ్మెల్సీ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ రేవీంద్రపాడు శంగారపురం పెద్దపాలెం వీర్లపాలెం కొండూరు గొడవర్రు పెద్దపాలెం చినిపాలెం పేరకలపూడి గ్రామాలలో విస్తత ప్రచారం చేయటం జరిగింది. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెట్టీ బాలరాజు వై స్టాలిన్ ఎం ఏసు పాదం పాల్గొన్నారు .

ప్రజాశక్తి మంగళగిరి : లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మంగళగిరి పట్టణంలోని భార్గవపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటును లక్ష్మణరావు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె వి రాఘవులు, ఎం బాలాజీ, జె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ మంగళగిరి మండలం యర్రబాలెం లోని వేపచెట్టు సెంటర్, రైస్ మిల్లు బజారు, మసీద్ సెంటర్ లలో పిడిఎఫ్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాల ను పంపిణి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అత్తలూరి వీరవెంకయ్య, చిలుకోటి సత్యనారాయణ, అంతోని, మహిళా సంఘం నాయకురాలు లంకే రాధిక, జనవిజ్ఞాన వేదిక నాయకులు సరికొండ రామరాజు తదితరులు పాల్గొన్నారు.